లబ్ధిదారులతో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

# సంక్షేమ పథకాల్లో కోతలు పెట్టొద్దు

- అమలులో రాజకీయాలు వద్దు
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి
- జమ్మికుంటలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

జమ్మికుంట, జనవరి 24 : 'ప్రజలకు ఉపయోగపడే ఆరోగ్యశ్రీలాంటి పథకాన్ని వైఎస్ తీసుకువస్తే.. దానిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కొనసాగించారు. అంతేకాదు.. ఎన్నో పథకాలు అమలు చేసి, దేశానికే ఆదర్శంగా నిలించారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల్లో కోత పెడుతున్నరు. ఇది పద్ధతి కాదు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రతి పథకాన్నీ అమలు చేయాల్సిందే. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందే.. పథకాల అమలులో రాజకీయాలు వద్దు.' అంటూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్‌లో తహసీల్దార్ రమేశ్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై 86 మందికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ అందించిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగించడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఇంటింటికీ వచ్చి చెక్కులను ఇచ్చానని, రేవంత్ సర్కార్ పెట్టిన ఆంక్షలు లబ్ధిదారులను ఇక్కడకు వచ్చేలా చేశాయన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఇక్కడ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సంపత్, తహసీల్దార్ రమేశ్‌బాబు, ఎంపీడీవో భీమేశ్, ఎంపీవో వెంకటేశ్వర్లు, డీటీ శ్రీనివాస్, కౌన్సిలర్లు, తదితరులున్నారు.

**పాలకవర్గం సేవలు మరువలేనివి**

జమ్మికుంట, జనవరి 24 : జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గం ప్రజలకు అందించిన సేవలను మ రువలేనివని, ప్రజా సమస్యలను తమవంతుగా పరిష్కరించడంలో గొప్పగా కృషి చేశారని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు అధ్యక్షతన పాలకవర్గం చివ రి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. కమిషనర్ ఎండీ ఆయాజ్ పలు అభివృద్ధి పనులకు నిధులు, కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కాలపరిమితిని పొడగింపు, తదితర అంశాలను సభ్యుల ముం దుంచారు. సభ్యులంతా సదరు అంశాలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం పాలకవర్గం పదవీ కాలం ము గియనున్న నేపథ్యంలో సన్మా న కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీల కతీతంగా పనిచేశారని, పార్టీలు వేరైనా అభివృద్ధిలో కలిసి పనిచేయడం అభినందనీయమన్నారు. తర్వాత మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న–కోటి, సభ్యులందరినీ శాలువాలు కప్పి సన్మానించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రసాభాసగా గ్రామసభలు..

- అర్హుల పేర్లు జాబితాలో లేకపోవడంపై ప్రజల అసహనం
- అధికారుల నిలదీత

చిగురుమామిడి, జనవరి 24 : మండలంలోని పలు గ్రామాల్లోని గ్రామసభల్లో అధికారులను, అధికార పార్టీ నాయకులను గ్రామస్తులు నిలదీశారు. మండలంలోని చిన్న ముల్కనూర్, కొండాపూర్, రామంచ, పీచుపల్లి గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అర్హులైన వారందరికీ ఎందుకు రాలేదని అధికారులను గ్రామస్తులు ప్రశ్నించారు. అనర్హులను ఎందుకు ఎంపిక చేశారని ప్రశ్నించారు. ఈ గ్రామసభలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో మధుసూదన్, మండల పశువైద్యాధికారి సాంబ రావు, ఎంపీవో రాజశేఖర్ రెడ్డి, ఏఈ నిరంజన్ రెడ్డి, ఏవో రాజుల నాయుడు, ఆర్ఐ అరుణ్ కుమార్, అనిత, శ్వేత పాల్గొన్నారు.

**అర్హుల పేర్లు జాబితాల్లో ఏవి..?**

శంకరపట్నం, జనవరి 24 : ప్రజాపాలనలో భాగంగా ఎంపిక చేసిన నాలుగు పథకాలలో పలువురు అర్హులకు చోటు దక్కలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పలపల్లి, అంబేద్కర్ నగర్, నల్ల వెంకయ్య పల్లి, గుడాటిపల్లి గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన నూతన పథకాల అర్హుల జాబితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులను నిలదీశారు. ఇప్పలపల్లి, అంబేద్కర్ నగర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల అర్హుల జాబితాల్లో పేదలకు చోటు కల్పించలేదని అధికారులతో వాదనకు దిగారు. పలు గ్రామాల్లో అనర్హులకు చోటు కల్పించారని అసంతృప్తి వ్యక్తం చేశారు.

**గంధరగోళం**

వీణవంక, జనవరి 24 : మండలంలోని నర్సింగాపూర్, ఇప్పలపల్లి గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేయగా, అధికారులు నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల లిస్టును సభాముఖంగా చదివి వినిపించారు. దీంతో గ్రామస్తులు అధికారులు చదివి వినిపించిన జాబితా తప్పుల తడకగా ఉందని, అర్హులైన వారికి అన్యాయం జరిగిందంటూ అధికారులను నిలదీశారు. దీంతో సభ గంధరగోళంగా మారింది. నర్సింగాపూర్ గ్రామంలో ఉండాటి పోచమ్మ అనే మహిళ ఒక్క లిస్టులో కూడా తన పేరు లేదని కన్నీళ్లు పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

**అనర్హులకు సంక్షేమ పథకాలు**

గంగాధర, జనవరి 24: మండలంలోని ఉప్పరమల్యాల, కురిక్యాల, కాసారం, ఇస్లాంపూర్, కొండన్నపల్లి, కాచిరెడ్డిపల్లి, వెంకటాయపల్లి, హిమ్మత్‌నగర్, ఒద్యారం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించారు. గ్రామసభలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. జాబితాల్లో అనర్హులకే పెద్దపీట వేశారని, అన్నీ ఉన్నివారికి సంక్షేమ పథకాలు ఇస్తారా అని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. ఇంతమాత్రానికి గ్రామసభలు ఎందుకు నిర్వహిస్తున్నట్లు, నేరుగా మీ ఇష్టం ఉన్నవారికి ఇచ్చుకోవాలని అధికారులకు గ్రామస్తులు సూసించారు.

మానకొండూర్ రూరల్: మండలంలోని శంషాబాద్, నిజాయితిగూడెం, రాఘవాపూర్, పెద్దూర్‌పల్లి, బంజేరుపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయా గ్రామాల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించారు. జాబితాను అధికారులు చదివి వినిపించారు. అర్హుల పేర్లు లేకపోవడంతో, అనర్హుల పేర్లు ఉన్నాయని గ్రామస్తులు ఆందోళ వ్యక్తం చేశారు. తహసీల్దార్ బండి రాజేశ్వరి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైదాపూర్, జనవరి 24: ఘనపూర్, పెర్కపల్లి, ఆకునూర్, వెంకటేశ్వర్లపల్లి, సైదాపూర్ గ్రామాల్లో అధికారులు గ్రామ సభాలు నిర్వహించారు. పలు గ్రామాల్లో నిరసనలు వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసాలో అర్హుల ఎంపిక పట్ల ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

వీణవంక : అధికారులను నిలదీస్తున్న ప్రజలు

చిగురుమామిడి : ముల్కనూరులో తహసీల్దార్‌ను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

**రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి**

సైదాపూర్, జనవరి 24: మండలంలోని ఘనపూర్‌కు చెందిన గంటి శ్రీనివాస్ గుర్తు తెలియని వాహనం ఢీకొని శుక్రవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దుద్దెనపల్లి నుంచి ఘనపూర్‌కు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## కేవీలో జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

తిమ్మాపూర్, జనవరి 24 : అల్గునూర్ గ్రామంలో గల కేంద్రీయ విద్యాలయంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా పరాక్రమ్ దీవస్‌ను పురస్కరించుకొని జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని సీబీఎస్ఈ, స్టేట్ సెలబస్ పాఠశాలల నుంచి వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో నవోదయ, ఆల్ఫోర్స్ పాఠశాలల వి ద్యార్థులు ప్రథమ స్థానంలో నిల్వగా వారికి ట్రోఫీ, ప్రసంశా పత్రాలను అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ డిజిటల్ సర్టిఫికెట్స్, ప్రధాని నరేంద్రమోదీ రచించిన ఎక్సామ్ వారియర్ అనే పుస్తకాలను కేవీకే ప్రిన్సిపాల్ పంకజ్ ప్రదానం చేశారు.

## జిల్లా స్థాయి స్పోర్ట్స్ గేమ్స్ మీట్ ప్రారంభం

కొత్తపల్లి, జనవరి 24 : నగరంలోని బీఆర్ అంబేద్కర్ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ మహిళా కళాశాలలో జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్‌స్పోర్ట్స్, గేమ్స్‌మీట్ శుక్రవారం అట్ట హాసంగా ప్రారంభమయ్యాయి. సాంకేతిక రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ జీ అప్పారావు, డాక్టర్ బీ రాజగోపాల్ అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడాకారులకు గెలుపు ఓటములకంటే పోటీల్లో పాల్గొనడమే ముఖ్యమని, చదువుతో పాటు క్రీడలపై విద్యార్థులు దృష్టిసారించాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని 10 కళాశాలల నుంచి హాజరైన విద్యార్థులకు పలు అంశాల్లో క్రీడాపోటీలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి శోభారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, జనవరి 24 : జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కరీంనగర్‌లో కామర్స్ విభాగంలో ఒకటి ఖాళీ ఉందని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకానికి అభ్యర్థులు జనవరి 25 ఉద యం 11.00 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరవ్వాలన్నారు.

## దివ్యాంగుల పునరావాస పథకానికి ..

కలెక్టరేట్, జనవరి 24 : దివ్యాంగుల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం గా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచి కొనసాగుతున్న దివ్యాంగుల ఉపాధి, పునరావాస పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కే సబితాకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఫిబ్రవరి 2వ తేదీలోపు http;\\tgobmms. cgg. gov.in\ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## కేవీ నారాయణరెడ్డి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

జమ్మికుంట, జనవరి 24 : రాష్ట్ర మాజీ మంత్రి, ప్రభుత్వ (ఆదర్శ) కళాశాల వ్యవస్థాపకుడు స్వర్గీయ కేవీ నారాయణ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ రామస్వామి మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థుల కోసం 1965లో ఇక్కడ ఆదర్శ కళాశాలను కేవీ నారాయణరెడ్డి ఏర్పాటు చేశారని, ఆయనకు ఇక్కడి ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. అనంతరం డిగ్రీ అడ్మిషన్ల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు, సభ్యులు ఉన్నారు.

## ప్రమాదాల నివారణపై అవగాహన

చిగురుమామిడి, జనవరి 24 : చిగురుమామిడి మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్రమాదాల నివారణ, సైబర్ క్రైమ్‌పై ఎస్సై బండి రాజేశ్ గ్రామస్తులకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ఎవరైనా సైబర్ క్రైం కు గురైనట్లయితే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు సంప్రదించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలను పాటించాల ని గ్రామస్తులకు సూచించారు. 18 ఏండ్ల లోపు పిల్లలు వాహనాలు నడిపినట్లయితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై సూచించారు.

## ఆశయసాధనకు కృషి చేయాలి

నివాళులర్పిస్తున్న నాయీబ్రాహ్మణ సేవ సంఘం నాయకులు

తెలంగాణచౌక్, జనవరి 24 : కర్పూరి ఠాకూర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య సూచించారు. నగరంలోని కుల సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కర్పూరి ఠాకూర్ 101వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల సంపత్, నగర గౌరవ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, నగరం ప్రధాన కంది వెంకటేశ్, నాయకులు శ్రీనివాస్, వేణు, నీలికొండ సదానందం పాల్గొన్నారు.

బైబిలను వివరాలు అడిగి తెలుసుకుంటున్న వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్

## హుజూరాబాద్ సబ్ జైలు తనిఖీ

హుజూరాబాద్ టౌన్, జనవరి 24: పట్టణంలోని సబ్‌జైల్‌ను శుక్రవారం వరంగల్ రేంజ్ డీఐజీ ఎం సంపత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు రికార్డులను పరిశీలించి, ముద్దాయిలతో కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు ఆవరణలో నడుస్తున్న పెట్రోల్ పంపును పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ సబ్ జైలు సూపరింటెండెంట్ ఎం దేవేందర్, అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ సురేశ్, జూనియర్ అసిస్టెంట్ రమణ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## పెరటి కోళ్ల పంపిణీ

మానకొండూర్, జనవరి 24 : పీవీ నర్సింహరావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం, పశు వైద్యశాల కోరుట్ల వారి ఆధ్వర్యంలో భారత వ్యవసాయ పరిశోదనా మండలి వారి సౌజన్యంతో షెడ్యూల్ కులాల ఉపప్రణాళిక పథకంలో భాగంగా శుక్రవారం మానకొండూర్ పశువైద్యశాల ఆవరణలో షెడ్యూల్ కులాలకు చెందిన 220 మంది రైతులకు 2000 పెరటి కోళ్లు, ధాణా, నీటి తొట్లను ఉచితంగా పంపణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ, పెరటి కోళ్లను వ్యవసాయ అనుబంధ రంగంగా మలుచుకుంటే ఎటువంటి పెట్టుబడి లేకుండా రైతులు పోషకాలతో కూడినటువంటి గుడ్లు, మాంసం పొందడమే కాకుండా ఆదనపు ఆదాయాన్ని అర్జించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమ కన్వీనర్, అసోసియేట్ ప్రొఫెసర్ డీ రాంబాబు, సహాయ సంచాలకుడు డాక్టర్ వినోద్‌కుమార్, మండల పశువైద్యాధికారులు సుశ్మిత, అరవింద్‌రెడ్డి, పశువైద్య కళాశాల భోదన సిబ్బంది డాక్టర్ విశాల్‌కుమార్, నాగేశ్వర్ పాల్గొన్నారు.

## పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

గంగాధర, జనవరి 24 : ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయ సంఘం గంగాధర మండల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కాలెండర్‌ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోమటి శ్రీనివాస్, అట్ల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండల ఆనం దం, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్, మొగిలి కాంతయ్య, ఇరుగురాల ప్రశాంత్, గంగాధర్, గొడిశాల మహేందర్, మొగిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

రామడుగు, జనవరి24 : వెదిర చావడి సమీపంలోని గ్రామీణ గ్రంథాలయంలో స్థానిక వినాయక రెడ్డి సంఘంతో పాటు జిల్లా కేంద్రానికి చెందిన రాజరాజేశ్వరి, శాతావాహన, మానేరు, మంకమ్మతోట లయన్స్‌క్లబ్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వంద మందికి కంటి పరీక్షలు చేయగా, వారిలో 60 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. బాధితులను కరీంనగర్‌లోని రేకుర్తి కంటి దవాఖానకు తరలించారు. రాజరాజేశ్వరి లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు శశికళ, జోన్ చైర్మన్ సరళ, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు సత్యనారాయణరావు, గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, సుధీర్‌రావు, వినాయక రెడ్డిసంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజిరెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

చిగురుమామిడి, జనవరి 24: జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చూపి మొదటి స్థానంలో రాణించిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రబియా భాషి తెలిపారు.

## కస్తూర్బాలో టీబీపై అవగాహన

జమ్మికుంట, జనవరి24: డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు.. టీబీ అలెర్ట్ ఇండియా–ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ సహకారంతో వావిలాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు టీబీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆబాది ఏఏఎం సెంటర్ వైద్యురాలు సం ధ్యారాణి, హెచ్ఈ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, క్షయ వ్యాధితో బాధపడేవారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల స్పెషలాఫీసర్ సుప్రియ, టీబీ కో–ఆర్డినేటర్ తిరుపతి పాల్గొన్నారు.

## శీతల పానియాలతో అనర్థాలు

శంకరపట్నం, జనవరి 24 : శీతల పానియాలతో అనర్థాలు పొంచి ఉంటాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ సూచించారు. శుక్రవారం మండలంలోని ముత్తారం గ్రామంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తల్లులు, చిన్నారులకు పలు సూచనలు చేశారు. శీతల పానియాలు సేవవనంతో జీర్ణవయవాల్లోకి ఫెస్టిసైడ్స్ అవశేషాలు వెళ్లే అవకాశాలు ఉన్నాయన్నారు. వాటితో జీర్ణకోశ సమస్యలు ఏర్పడతాయని చెప్పారు.

## పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం ముఖ్యం

గన్నేరువరం, జనవరి 24 : పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత సూచించారు. మండలంలోని ఖాసీంపేట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం సభ, పోషకాహారం ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్యామల, ఏఎన్ఎం భూలక్ష్మి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విద్యుత్ అర్టిజన్ల దీక్ష

ముకరంపుర, జనవరి 24 : విద్యార్హతకు అనుగుణంగా కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ అర్టిజన్ కన్వర్షన్ (టీవీఏసీ) జేఏసీ ఆధ్వర్యంలో అర్టిజన్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, అర్టిజన్ల కన్వర్షన్ పూర్తయ్యే వరకు విద్యుత్ సంస్థలో కొత్త నోటిఫికేషన్ ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. తమను పూర్తి స్థాయి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీవీఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ అమానుల్లా, చైర్మన్ శివ కృష్ణ కన్వీనర్ జీవన్, మద్దెల శ్రీనివాస్, శ్రీనివాస్ నాయక్, చందర్ సింగ్ ఠాకూర్, వెలిశెట్టి రమేశ్, కనకారెడ్డి, అనంత రెడ్డి, పర్శరాము, అశోక్, రమేశ్, చంద్రశేఖర్, పీ శ్రీనివాస్, రవి, వేణు, శ్రీకాంత్, రమాదేవి, రమ్యకృష్ణ, సుజాత, స్వప్న, వాణి, విజయ లక్ష్మి, సరిత పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

కలెక్టరేట్, జనవరి 24 : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ముత్తూట్ ఫైనాన్స్‌లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి వీ శ్రీధర్ తెలిపారు. ఇంటర్న్‌షిప్, ప్రొబేషనరీ అధికారి పోస్టులకు 32 ఖాళీలున్నట్లు, సాధారణ డిగ్రీతో పాటు ఎంబీఏ కోర్సులు ఉత్తీర్ణులైన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. 19 నుంచి 25 ఏండ్ల వయసు గల ఔత్సాహికులు ఈ నెల 25న నగరంలోని స్వశక్తి కళాశాలలో గల ఈజీఎంఎం కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు తమ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

## సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, జనవరి 24 : శాతావాహన విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే సెమిస్టర్ పోస్టర్‌ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేశ్‌కుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ ఉమేశ్ కుమాల్ మాట్లాడుతూ, ఐసీఎస్ఎస్ఆర్ న్యూ ఢిల్లీ సహకారంతో 'డిజిటల్ ట్రాన్స్ఫార్మేషన్, బిజినెస్ డెవలప్మెంట్' అనే అంశంపై మార్చి 12, 13వ తేదీల్లో రెండు రోజులు జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాగా, అధ్యాపకులు, రిసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పరిశోధనా పత్రాలను రూపొందించి ఈ సెమినార్‌లో పాల్గొనాలని కోరారు. సెమినార్ కన్వీనర్ డాక్టర్ హరికాంత్, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అధ్యాపకులు బృందాన్ని అభినందించారు.

## ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే

మానకొండూర్, జనవరి 24 : మండలకేంద్రంలో డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డితో కలిసి మానకొండూర్‌లో డ్రైనేజీ వ్యవస్థ, మినీ ట్యాంక్‌బండ్‌పై చేపట్టిన సుందరీకరణ పనులు, గురుకుల పాఠశాల భవనాన్ని కవ్వంపల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరీంనగర్– వరంగల్ రహదారిపై డ్రైనేజీల లేమి కారణంగా వర్షపునీరు రహదారిపైకి చేరి ప్రజలకు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుందని ఈ సమస్యకు సుడా నిధులతో శాశ్వత పరిష్కారం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదేలు, వైస్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవి, నాయకులు తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చలిగంటి సంపత్, ఇర్ఫాన్, కోండ్ర సురేశ్ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీల్లో మానేరు విద్యార్థికి ప్రథమస్థానం

కొత్తపల్లి, జనవరి 24 : ప్రజ్ఞాభారతి కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీల్లో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థకు చెందిన విద్యార్థి ప్రతిభ చూపి ప్రథమస్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ జీ సరితారెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన సీహెచ్ సుస్వర పాటల పోటీల్లో జిల్లా స్థాయిలో మొదటిస్థానం సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పా